క్లుప్తంగా

నారాయణస్వామి ఆదాయం రూ.1.24 లక్షలు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని మిట్టపాలెం నారాయణస్వామి ఆలయానికి ఆదివారం రూ.1,24,925 ఆదాయం వచ్చినట్లు ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ఈఓ ఎస్‌జీఆర్. నరసింహ బాబు తెలిపారు. స్వామి దర్శనం టిక్కెట్ల అమ్మకం ద్వారా రూ.57,830, లడ్డుప్రసాదాల అమ్మకంద్వారా రూ.22,550, ఆలయంవద్ద నిర్వహిస్తున్న శాశ్వత అన్నదానం పథకం నిర్వహణకు విరాళాలుగా రూ.30,029, పంచామృతాభిషేకానికి విరాళంగా రూ.5,516, ఇతర విరాళాల కింద రూ.9 వేలు వచ్చినట్లు వారు పేర్కొన్నారు.

పాఠశాలలో నీటి వసతి ఏర్పాటు



నీటి వసతిని ప్రారంభిస్తున్న ఎంఈఓ ప్రసాదరావు

సీఎస్‌పురం(పామూరు): ప్రభుత్వ పాఠశాలల్లో దాతలు నీటి వసతి కల్పించడం కొనియాడదగినదని ఎంఈఓ జె.ప్రసాదరావు అన్నారు. మండలంలోని నల్లమడుగుల ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థుల టాయిలెట్స్, హ్యాండ్‌వాష్ షింక్‌ల ఏర్పాటు అవసరార్థం దాతలు పాతూరి వెంకటరెడ్డి, సుశీల రూ.40 వేల సొంత నిధులతో ఓవర్‌హెడ్ ట్యాంకు ఏర్పాటు చేసి ట్యాప్‌లు ఏర్పాటుచేశారు. హెచ్‌ఎం అహ్మద్, అనురాధ, సీఆర్‌పీ మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

హనుమంతునిపాడు: స్థానిక పీహెచ్‌సీలో సోమవారం 25 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దార్ల సందీప్‌కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ పథకం కింద గర్భిణులకు వైద్య పరీక్షలు చేస్తున్నామన్నారు. సీహెచ్‌ఓ కేవీ చెన్నయ్య సూపర్‌వైజర్లు పద్మావతి, బాలుడు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్సై అనూక్

పొన్నలూరు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో జరుగుతున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై అనూక్ అన్నారు. ఎస్సై పరీక్షా కేంద్రాన్ని సందర్శించి బందోబస్తును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకెళ్లకుండా ప్రతి రోజూ తనిఖీలు నిర్వహిస్తున్నారన్నారు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేసి బయట వ్యక్తులు వెళ్లకుండా పరీక్ష ముగిసే వరకు పోలీసులు అప్రమత్తంగా ఉన్నారన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత



విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేస్తున్న హెచ్‌ఎం, దాతలు

సీఎస్‌పురం(పామూరు): పదో తరగతి విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని హెచ్‌ఎం నాగినేని తిరుపతయ్య అన్నారు. స్థానిక పాఠశాలలో సోమవారం జరిగిన కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థి ముత్యాల నరేష్‌రెడ్డి తన సొంత నిధులతో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. అదేవిధంగా మజ్జిగ పంపిణీని పాఠశాల ఎస్‌ఎంసీ చైర్మన్ మూరం మస్తానయ్య ప్రారంభించారు. దాతలను హెచ్‌యం, ఉపాధ్యాయులు అభినందించారు.

నేడు విద్యుత్ వినియోగదారుల అదాలత్

సింగరాయకొండ: విద్యుత్ వినియోగదారుల అదాలత్, వినియోగదారుల సదస్సు ఈనెల 11వ తేది మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కందుకూరు పట్టణంలోని పామూరురోడ్డులో ఉన్న తిరుమల ఫంక్షన్ హాలులో జరగనున్నట్లు విద్యుత్ శాఖ ఈఈ మల్లెల నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ సీజీఆర్ఎఫ్ చైర్‌పర్సన్ ఎస్ విక్టర్ ఇమాన్యుయేల్ ఆధ్వర్యంలో జరిగే సదస్సుకు డివిజన్‌లోని సింగరాయకొండ, జరుగుమల్లి, కొండపి, కొండపి, పొన్నలూరు, వలేటివారిపాలెం, కందుకూరు టౌన్, కందుకూరు రూరల్, ఉలవపాడు, గుడ్లూరు, లింగసముద్రం మండలాల విద్యుత్ వినియోగదారులు పాల్గొని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.

మూలన మూలుగుతున్నాయ్..!



రైతుల ఇళ్లలో నిల్వ ఉన్న మినుములు



కొనుగోలు చేసి మినీ ట్రాక్టర్ ద్వారా తీసుకెళ్తున్న వ్యాపారులు

- గిట్టుబాటు ధరలు లేక ఇళ్లలో మూలుగుతున్న మినుములు, అలసంద
- వ్యాపారులు సిండికేట్‌గా మారి ధరల దిగ్గోత
- బయట వ్యాపారులు రాకుండా అడ్డగింత
- కొనుగోలు కేంద్రాలు లేక రైతుల విలవిల

హనుమంతునిపాడు: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అన్నదాతల గోడు పట్టించుకునే వారే కరువయ్యారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుంచి మద్దతు ధరకు పంటలు కొనుగోలు చేసేవారు. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి కరువైంది. గిట్టుబాటు ధరలు రాకపోవడం, దళారుల దోపిడీతో రైతులకు కనీసం పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదు.

గిట్టుబాటు ధర లేక..

మండలంలో ఈ ఏడాది మినుము 4000 ఎకరాల్లో, అలసంద 3,500 ఎకరాల్లో సాగు చేశారు. అయితే సాగు సమయంలో వర్షాలతో పంటలు దెబ్బతిన్నాయి. మినుము కూడా వర్షాలు తడిసింది. లేద అదునుగా సాగు చేసిన పంటలు కొంత పంట వచ్చింది. అయితే ధరలు లేకపోవడంతో రైతులు పంట దిగుబడిని ఇళ్లలోనే నిల్వ ఉంచారు.

దళారుల మాయాజాలం

ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడాన్ని దళారులు రైతులను దోపిడీ చేస్తున్నారు. ధరలు ఇష్టం వచ్చినట్లు దిగ్గోస్తున్నారు. వర్షానికి కాస్త తడిసిన గింజలను రూ.4,500 నుంచి రూ.5 వేలకు మాత్రమే అడుగుతున్నారు. తడుపు రాని మినుములను రూ.7,500లకు మించి ధర ఇవ్వడం లేదు. అలసలు కూడా రూ.7 వేలకు పైనే కొనుగోలు చేయడం లేదు. కాస్త తేమ ఉన్నా రూ.4,000 వేలకు మించి ధర రావడం లేదు. వ్యాపారులంతా కుమ్మక్కై ధరలు పెరగకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. బయట నుంచి వ్యాపారులు వస్తున్నా అడ్డుకునే పరిస్థితి ఇక్కడ నెలకొంది. దీంతో రైతులు ఏం చేయాలో తెలియక కొంత మంది ఇళ్లలోనే నిల్వ ఉంచుకోగా మరికొంత మంది బయట మార్కెట్‌లో అప్పులకు వడ్డీలు కట్టలేక వచ్చిన వరకు చాలనుకొని తెగనమ్ముకుంటున్నారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో ఆర్‌బీకేల ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుంచి పంటలను గిట్టుబాటు ధరలకు కొనుగోలు చేశారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవడంతో రైతులు విధి లేని పరిస్థితుల్లో దళారులకు అమ్ముకుంటున్నారు. ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మినుములు, అలసందలు, కందులు కొనుగోలు చేయాలని కోరుతున్నారు.

గిట్టుబాటు ధర లేక ఇళ్లలో నిల్వ చేశాను



వ్యాపారులు సగానికి సగం రేటుకు అడ్డంగా అడుగున్నారు. వ్యాపారులు అంత ఒక్కటై ఇతర వ్యాపారులను రానివ్వడం లేదు. మినుములు 100 బస్తాలు, అలసందలు 150 బస్తాల దిగుబడి వచ్చింది. గిట్టుబాటు ధర లేకపోవడంతో ఇళ్లలోనే నిల్వ ఉంచాను. ధర కోసం ఎదురుచూస్తున్నాను. వ్యాపారులు అడిగిన ధరలకు ఇస్తే పెట్టుబడులు కూడా రావు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలి. కల్పించి కొనుగోలు చేయాలి. గాయం సబ్బారెడ్డి. హాజీపురం గ్రామం, హనుమంతునిపాడు మండలం.

– గాయం సబ్బారెడ్డి, హాజీపురం



యువత పోరు వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దద్దాల నారాయణ, పార్టీ నేతలు

'యువత పోరు' విజయవంతం చేయండి

- దద్దాల నారాయణ యాదవ్ పిలుపు

కనిగిరిరూరల్: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కూటమి సర్కార్ మోసం చేస్తోందని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. విద్యార్థుల, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ, వారి అండగా.. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈ నెల 12న వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన ×యువత పోర్తును జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలతో కలిసి వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన, విద్యాదీవెన కింద ఇవ్వాల్సిన బకాయిలు, నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రయత్నాలు ఉపసంహరించుకోవాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయకుండా ప్రజలను చంద్రబాబు నాయుడు మోసం చేస్తున్నాడని ధ్వజమెత్తారు. కార్యక్రమానికి పార్టీ నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, జెడ్పీటీసీ సంఘ జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, మండలం పార్టీ అధ్యక్షుడు, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఒకేరెడ్డి, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి జి.ఆదినారాయణరెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు జి.బొర్రారెడ్డి, యక్కంటి శ్రీను, భువనగిరి వెంకటయ్య, కల్లూరి రామిరెడ్డి, వైస్ చైర్మన్ ఆర్ మాణిక్యరావు, కౌన్సిలర్లు తమ్మినేని సుజాత, దాసరి మురళీ, దేవరాజ్, పులి శ్రీను, చింతం శ్రీను, నాయకులు సూరసాని మోహన్‌రెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, సిరుప గోవర్ధన్ రెడ్డి, పార్టీ వివిధ విభాగాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ రసూల్, మితికాల గురవయ్య, వివిధ విభాగాల అధ్యక్షులు వాకుమళ్ల రాజశేఖర్‌రెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, సిద్ధారెడ్డి, షేక్ గయాజ్, కస్తాల బాలాజీ, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, మూలే గోపాల్‌రెడ్డి, సంగటి మహేంద్రరెడ్డి, ఎస్ మధుసూదన్ రెడ్డి, తూము వెంకట కృష్ణారెడ్డి, బత్తుల దేవరాజు, సైకం స్వర్ణ ఏడుకొండలురెడ్డి, సర్పంచ్‌లు తాతపూడి బాబు, శీలం సుదర్శన్, బాబు, నాగమణి, భారతి, సుస్మిత, షకీలా మేకల బాలు, ఇసాక్, సాంబిరెడ్డి, రవీంద్రారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, శ్రీహరిరెడ్డి, వై వెంకటరెడ్డి, శ్రీకాంత్, వెలుగొండయ్య, బొబ్బా రామరావు, పరుచూరి రమేష్, బొబ్బా శివరాం, ఎస్ వెంకటేశ్వరరెడ్డి, నారాయణ రెడ్డి, కొండారెడ్డి, వెంగాళరావు గుప్తా, వెంకటేశ్వర రెడ్డి,బలసాని యోహోశివ, భాస్కర్, ఈర్ల శ్రీను, మితికాల వెంకట్, కేశవ, మోటు మహిళా నాయకులు పాల్గొన్నారు. అనంతరం పార్టీ యూత్ నాయకుడు మూలే గోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. పార్టీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్, పార్టీ నేతలు గోపాల్‌రెడ్డికి కేక్‌ను తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

సావిత్రిబాయి పూలే సేవలు మరువలేనివి



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దద్దాల నారాయణ, నేతలు



మహ్మదాపురం పాఠశాలలో సావిత్రి బాయి పూలేకు నివాళి

కనిగిరిరూరల్: బడుగు బలహీన వర్గాల్లో విద్యోన్నతికి, వారి జీవితాల్లో వెలుగు నింపేందుకు అవిశ్రాంత కృషి చేసిన సావిత్రిబాయి పూలే అని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం సావిత్రిభాయి పూలే వర్ధంతిని నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పూలే దంపతులు ఎంతో కృషి చేశారని కీర్తించారు. మహిళలకు విద్య కోసం, మహిళా సాధికారత కోసం అవిశ్రాంత కృషి చేసిన తొలి భారత మహిళా ఉపాధ్యాయురాలు, గొప్ప మహిళా సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే అన్నారు. తొలుత సావిత్రిభాయి పూలే చిత్రపటానికి పూలల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీలు మడతల కస్తూరిరెడ్డి, ఒకేరెడ్డి, మాజీ ఎంపీపీ భువనగిరి వెంకటయ్య, పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, గోపవరపు బొర్రారెడ్డి, యక్కంటి శ్రీనివాస రెడ్డి, కల్లూరి రామిరెడ్డి, సూరసాని మోహన్‌రెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, గట్లా విజయ భాస్కర్‌రెడ్డి, తమ్మినేని సుజాత, గట్లా విజయభాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఆర్ మాణిక్యరావు, డాక్టర్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని ఘన నివాళి అర్పించారు. హెచ్‌ఎం కట్టా నాగమణి, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, మోషే, భాస్కర్‌రెడ్డి, కె.బాలయ్య, శశిభూషణ్, హిమబిందు, విజయలక్ష్మి, నారాయణ, సుజాత కిషోర్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి



మాట్లాడుతున్న కేజీ మస్తాన్

కొండపి: ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కేజీ మస్తాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కొండపిలో ఉపాధి పనులను సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లో ఉపాధి నిధులను తగ్గించారన్నారు. కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో కూలీలు వడదెబ్బకు మృత్యువాత పడుతున్నారన్నారు. కూలీలకు గడ్డపార, గంప, పనిముట్లు అందజేయాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రాథమిక చికిత్స కోసం మెడికల్ కిట్ ఇచ్చేవారని, ప్రస్తుతం రద్దు చేశారన్నారు. రోజురోజుకు పెరుగుతున్న ధరల నేపథ్యంలో రోజుకు కూలీ రూ.500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 12న విజయవాడలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని డిమాండ్ చేశారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం



నరసింహస్వామికి ప్రత్యేక పూజలు

కనిగిరిరూరల్: స్థానిక దేవాంగ నగర్‌లోని కేటీఆర్ స్కూల్ ప్రాంగణంలో ఉన్న లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ద్వితీయ వార్షిక వేడుకలు సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామికి విశిష్ట పూజలు చేశారు. పంచామృతాభిషేకం, హోమాలు, కళ్యాణోత్సవాలు, పల్లకి సేవా కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో, నియమనిష్టలతో నిర్వహించారు. మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి, దేవస్థాన చైర్మన్, కేటీఆర్ విద్యాసంస్థల అధినేత కుందురు తిరుపతిరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ నాయకులు సింగరాజు మాలకొండేశ్వరరావు, కొప్పరపు వెంకట సత్యన్నారాయణ, ఉప్పాల నరసింహారావు, దేవకి సుబ్రహ్మణ్యం, కొలిపర్తి మారుతీ, వాగిచర్ల వెంకటేశ్వర్లు, ధూళిపాళ్ల వీరభద్రరావు, మారెళ్ల ఉమాకాంత్, ఉప్పాల సుబ్బారావు, మాలకొండయ్య, హనుమంతరావు, ఎంసీకే రెడ్డి, రఘురామిరెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు



విద్యుత్ కార్యాలయ ప్రాంగణంలో వివరాలు వెల్లడిస్తున్న ఈఈలు

సీఎస్‌పురం(పామూరు): విద్యుత్‌చౌర్యానికి పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఒంగోలు డీపీఈఈ హైమావతి, కనిగిరి ఈఈ ఉమాకాంత్, డీఈఈ క్రిష్ణారెడ్డి అన్నారు. మండలంలో సోమవారం ఒంగోలు విజిలెన్స్ డీపీ ఆధ్వర్యంలో విద్యుత్ సిబ్బంది 30 బృందాలుగా ఏర్పాడి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా అధికలోడు, విద్యుత్‌చౌర్యానికి సంబంధించి 18 సర్వీసులకు రూ.2.40 లక్షల జరిమానా విధించినట్లు తెలిపారు. విద్యుత్ సర్వీసుదారులు తమ సర్వీసు విద్యుత్ వినియోగ కెపాసిటీని పెంచుకోదలచుకుంటే స్వచ్ఛందంగా డిపాజిట్‌ను 50 శాతం రాయితీపై చెల్లించి సర్వీస్ కెపాసిటీ పెంచుకోవచ్చన్నారు. ఏఈ షేక్.రసూల్, ఎల్‌ఐ మల్లయ్య, కరుణాకర్, లైన్‌మెన్‌లు ఖాదర్‌బాషా, క్రిష్ణ, ఎనర్జీ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం



పామూరులో ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

పామూరు: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి, అంగన్‌వాడీ సంఘ నాయకులు పేర్కొన్నారు. అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక సుందరయ్య భవన్‌సెంటర్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని కోరితే ప్రభుత్వం అంగన్‌వాడీలపై వ్యవహరించే తీరు బాధాకరమన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు ఉచితంగా గ్యాస్ ఇవ్వాలని, మెనూ చార్జీలు పెంచాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించడంతో పాటు గ్రాట్యుటీ రూ.2 లక్షలకు పెంచాలన్నారు. రాజ్యలక్ష్మి, భాగ్యలక్ష్మి, ఫణిదకుమారి, వాణి, కృష్ణవేణి, కవిత పలువురు పాల్గొన్నారు.

నూరుశాతం ఫలితాలు సాధించాలి

టంగుటూరు: పదో తరగతి పరీక్షల్లో నూరుశాతం ఫలితాలు సాధించాలని ఎంఈఓ చెంచుపున్నయ్య అన్నారు. స్థానిక తూర్పు నాయుడుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు హెచ్‌ఎం సుధారాణి అధ్యక్షతన నిర్వహించారు. విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు పాఠశాలకు కుర్చీలను బహూకరించారు. సిబ్బంది పి. సురేష్, బి.శ్రీనివాస్, మాధురి జ్యోతి, నిర్మలదేవి, శారద, సీఆర్పీ శ్రీనివాసరావు, బాలకృష్ణ, వేణు పాల్గొన్నారు.

గిరిజనులకు ఇళ్ల పట్టాలివ్వాలి



సీపీఎం నేతలకు సమస్యను విన్నవిస్తున్న గిరిజనులు



సమస్యలు తెలుసుకుంటున్న సీపీఎం నేతలు

టంగుటూరు: సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర బృందం సోమవారం మండలంలోని కొణిజేడు గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామంలోని 30 కుటుంబాల గిరిజనులు ఇళ్ల పట్టాలు లేవని సీపీఎం బృందానికి విన్నవించారు. కరెంట్ మీటర్లు లేకపోవడంతో చీకట్లో ఉంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పక్కా గృహాలు లేక గూడారాలు వేసుకొని జీవనం సాగిస్తున్నామని తెలిపారు. గిరిజనులకు వెంటనే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సీపీఎం నేతలు డిమాండ్ చేశారు. హైస్కూల్ ప్రహరీ వద్ద ఉన్న ఎస్సీ కాలనీలో కొన్ని కుటుంబాలకు మంచినీటి కుళాయిలు లేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సమస్యను పరిష్కరించాలని బృందం డిమాండ్ చేసింది. బృందంలో జిల్లా నాయకులు వి.బాలకోటయ్య, టి.రాము, వి.మోజెస్, ఎస్‌కే మీరాస్, ఎం కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): ప్రజా సమస్యల పరిష్కారంలో పాలకులు, అధికారులు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సయ్యద్ హనీఫ్ అన్నారు. ప్రజాచైతన్య యాత్రల్లో భాగంగా స్థానిక రహమత్ నగర్‌లో ఇంటింటికి వెళ్లి ప్రజాసమస్యలను తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ సైడుకాల్వలులేక పారిశుధ్య సమస్య తలెత్తుతోందని, నివేశనాస్థలాలు లేవని, మద్యంతో యువత చెడువ్యసనాలకు బానిసలవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దీనిపై పాలకులు, అధికారులు స్పందించి న్యాయం చేయాలన్నారు. సీపీఎం మండల కార్యదర్శి ఊసా రాజ్యలక్ష్మి, ఎస్.తిరుపతిరెడ్డి, ఊసా వెంకటేశ్వర్లు, గుర్రం లక్ష్మయ్య, పి.నరసింహ పాల్గొన్నారు.

ఛలో విజయవాడ జయప్రదం చేయండి



వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్మికులు

పామూరు: పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 17వ తేదీ సోమవారం తలపెట్టిన ఛలో విజయవాడను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి అన్నారు. ఈ మేరకు సోమవారం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఈఓపీఆర్‌డీ జి.అరవిందారెడ్డికి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు మున్సిపల్ కార్మికులతో సమానంగా వేతనాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. నిత్యావసరాల అధిక ధరలతో, చాలీచాలని వేతనాలతో నిత్యం కార్మికులు నానా ఇబ్బందులు పడుతున్నారని, టెండర్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలని, నివేశనా స్థలాలు లేని పంచాయతీ కార్మికులకు స్థలాలు ఇప్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రకాశం, మాలకొండయ్య, కొండమ్మ, లక్ష్మీదేవి, పలువురు కార్మికులు, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

పూడికతీత పనులు ప్రారంభం

సాక్షి ఎఫెక్ట్..



జేసీబి సహాయంతో పూడికతీత పనులు చేయిస్తున్న అధికారులు

కొండపి: 'అధ్వానం ఆలకించేదెవరు..?' అన్న శీర్షికన సాక్షిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. జెండా చెట్టు ప్రాంతంలోని మురుగు కాల్వల్లో పూడికతీత పనులను సోమవారం ప్రారంభించారు. గత కొన్ని రోజులుగా కాల్వల్లో చెత్తా చెదారం పేరుకుపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

ప్రజా వేదికకు ఒకే ఒక్క అర్జీ

హనుమంతునిపాడు: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావేదికకు ఒకే ఒక అర్జీ వచ్చినట్లు తహసీల్దార్ దిలీప్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందనవనం పంచాయతీ నుంచి భూమి సమస్య పరిష్కరించాలని అర్జీ వచ్చినట్లు పేర్కొన్నారు. వచ్చిన అర్జీని వారంలో పరిష్కరిస్తామన్నారు.


పొగాకు వేలం ప్రారంభం



పొగాకు బేళ్లను పరిశీలిస్తున్న గుంటూరు పొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్‌కుమార్

కొండపి: మండల కేంద్రంలోని పొగాకు బోర్డులో సోమవారం పొగాకు వేలం ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా గుంటూరు పొగాకు బోర్డు చైర్మన్ సీహెచ్ యశ్వంత్‌కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసి వేలాన్ని ప్రారంభించారు. మొదటి రోజు జువ్విగుంట గ్రామానికి చెందిన 18 బేళ్లు రాగా అత్యధికంగా రూ.280 ధర పలికింది. మొదటిరోజు వేలంలో 7 కంపెనీలు పాల్గొనగా మొత్తం బేళ్లు కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్ యశ్వంత్‌కుమార్ రైతులకు పలు సూచనలు చేశారు. వైస్ చైర్మన్ బి.బ్రహ్మయ్య, కాఫ్ కమిటీ చైర్మన్ కొల్లూరి హరిబాబు, ఫైఫా వైస్ ప్రెసిడెంట్ పోటు మురళి, వేలం అధికారి జి.సునీల్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

కూరగాయల స్టాల్ ఏర్పాటు



కూరగాయలు కొనుగోలు చేస్తున్న ఎంపీడీఓ

సింగరాయకొండ: మండల కాంప్లెక్స్‌లో ప్రతి సోమవారం ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన కూరగాయలు, ఆకుకూరలతో స్టాల్ ఏర్పాటు చేయనున్నట్లు ఏఓ సుధాకర్ తెలిపారు. రసాయనాలతో కాకుండా సేంద్రీయ ఎరువులు, కషాయలతో పండించిన పంటలు తినడం వల్ల ఆరోగ్యకరంగా ఉంటామన్నారు. వ్యవసాయ శాఖ ఏడీఏ నిర్మలకుమారి, తహసీల్దార్ టి రవి, ఎంపీడీఓ డి.జయమణి, ఏపీఎం భాగ్యలక్ష్మి పాల్గొని కూరగాయలు కొనుగోలు చేశారు.